# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 1 మే 2024

సంపుటి: 14, సంచిక: 26, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## టెన్త్ ఫలితాల్లో ... 91.31శాతం ఉత్తీర్ణత

**మళ్లీ అమ్మాయిలదే హవా.. నిర్మల్ ఫస్ట్ వికారాబాద్ లాస్ట్**

జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

2



## అభివృద్ధి అంటే... బటన్ నొక్కడం కాదు

ఐదేళ్లలో జగన్ చేసిన అభివృద్ధి ఏమిటి

సంపద సృష్టించి పేదలకు పంచుతా

దెందులూరు ప్రజాగళం సభలో బాబు

02





# కెసిఆర్ అవినీతిని... కాపాడుతున్న కాంగ్రెస్

**కాళేశ్వరం వర్సెస్ ఓటుకు నోటు కేసులో కాంగ్రెస్ బిఆర్ఎస్ రాజీ**



గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మతపరమైన రిజర్వేషన్లను అడ్డుకుంటాను

కాంగ్రెస్ పంచ సూత్రాల పాలనలో అవినీతి, అబద్దాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు

డబుల్ ఆర్ ట్యాక్స్‌తో తెలంగాణలో దోపిడి

ఎస్సీ వర్గీకరణను బిజెపి సాధించి పెడుతుంది

బిఆర్ఎస్ దోపిడీ బాటలోనే కాంగ్రెస్ ప్రయాణం

కాళేశ్వరం అవినీతిని దాచిపెడుతున్న కాంగ్రెస్

ఓటుకు నోటు కేసులో నోరు మెదపని బిఆర్ఎస్

కాంగ్రెస్ బిఆర్ఎస్ డ్రామాలను కట్టించాలంటే బిజెపిని గెలిపించాలి

**మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు**

**మెదక్ ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు. తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా తాజాగా మోదీ -మిగతా 2వ పేజీలో

# రాముడిని అవమానించిన బిజెపి

**ఓట్ల కోసం రాముడి కళ్యాణానికి ముందే అక్షింతలు పంచిన బిజెపి**

రేగొండ జన జాతరలో రేవంత్ రెడ్డి



*భూపాలపల్లి ఏప్రిల్ 30(నిఘా న్యూస్)* రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవుడి పేరుతో రాజకీయం చేయడం తగదన్నారు. దేవుడు అందరివ ఆడని, బిజెపి మాత్రం రాజకీయాలకు వాడుకుంటుందని అన్నారు. తెలంగాణకు మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. సీతారాముల కళ్యాణం చేసిన తర్వాత అక్షింతలు ఇస్తామని కానీ కళ్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షింతలు పంచారని చెప్పారు. రాముడిని బీజేపీ అవమానించిందని మండిపడ్డారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా జయ శంకర్ భూపాలపల్లి -మిగతా 2వ పేజీలో



## లైగింక ఆరోపణలపై రేవణ్ణ సస్పెన్షన్

కర్నాటకలో జెడిఎస్ సంచలన నిర్ణయం

సిట్ విచారణను స్వాగతించిన కుమారస్వామి

02

## పిడికెడు మట్టి చెంబెడు నీళ్ళు.. తెలంగాణకు గాడిద గుడ్డు




పదేళ్లు తెలుగు రాష్ట్రాలకు చేసింది శూన్యం

ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

02

## ఫేక్ వీడియోపై స్పందించిన అమిత్ షా



కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

రిజర్వేషన్ల బలోపేతం బిజెపితోనే సాధ్యం

మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

02

## వరాల జల్లు కురిపించిన... ఉమ్మడి టీడీపి మేనిఫెస్టో

**అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం**

మహిళలు, బిసిలు లక్ష్యంగా వరాల ప్రకటన



**అమరావతి ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఎన్నికలు సవిరీపిస్తున్న వేళ టీడీపీ కూటమి మేనిఫెస్టో విడుదల్కెంది. రాష్ట్రంలో మహిళలపై వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే ఇవి చేస్తామంటూ ఆడబిడ్డల కోసం అదిరిపోయే స్కీమ్స్ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా ఈ పథకాలను ప్రకటించారు. తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో -మిగతా 2వ పేజీలో

## ఎన్నికలకు ముందు... కేజ్రీని ఎందుకు అరెస్ట్ చేశారు

**కేజ్రీవాల్ అరెస్ట్‌పై సుప్రీం విచారణ**

శుక్రవారంలోగా సమాధానం చెప్పాలి

ఇడిని ఆదేశించిన న్యాయస్థానం



*న్యూఢిల్లీ ఏప్రిల్ 30(నిఘా న్యూస్)* ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో -మిగతా 2వ పేజీలో



డబుల్ ఆర్ ట్యాక్స్‌పై... విచారణకు

# ఈడీ, ఐటీని దించాలి

**కొత్తగూడెం సభలో కేసీఆర్ డిమాండ్**

**కొత్తగూడెం ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ మిలాఖత్ కాకపోతే వెంటనే ఆర్ ట్యాక్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇన్‌కం ట్యాక్స్‌ను విచారణ కోసం రంగంలోకి దించాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు డిమాండ్ చేశారు. బస్‌యాత్ర మంగళవారం కొత్తగూడెం చేరుకున్నది. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి ఆందోల్‌లో ఒక సభలో మాట్లాడిండు. రేవంత్‌రెడ్డి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నడని -మిగతా 2వ పేజీలో

## మోడీ చేతిలో జగన్ రిమోట్ కంట్రోల్

ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు

మేలు చేసినందుకే పొన్నవోలుకు పదవి నజరానా

వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు

02



# తల వంచనిది... తెలంగాణ పౌరుషం

**కార్యకర్తల అండ ఉన్నంత వరకు భయపడే ప్రసక్తే లేదు**

తెలంగాణకు పట్టిన చీడ కెసిఆర్

అమిత్ షాను ఆవరించిన కెసిఆర్ ఆత్మ

అందుకే ఢిల్లీ పోలీసులను పంపారు

బిఆర్ఎస్, బిజెపిల మధ్య అవగాహన ఉంది

పరకాల జనజాతర సభలో రేవంత్ రెడ్డి



**వరంగల్ ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని.. అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్‌లు కేసు పెట్టారని -మిగతా 2వ పేజీలో



## కూటమికి బిజెపి బలవంతపు మద్దతు

మోడీ ఫోటో లేని కూటమి మేనిఫెస్టో

ఢిల్లీ నుంచి ఫోన్ కాల్ రావడంతో తొలగింపు

బాబును బిజెపి నమ్మడం లేదు

అందరినీ మోసం చేయడమే బాబు లక్ష్యం

ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్ విసుర్లు

*అన్నమయ్య ఏప్రిల్ 30(నిఘా న్యూస్):* టీడీపీ, జనసేన మేనిఫెస్టోపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హామీలన్నీ మోసమేనని బీజేపీ -మిగతా 2వ పేజీలో

# వైసిపి అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తోట నరసింహం కుమార్తె ప్రసున్న



**గోకవరం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా గోకవరం మండలంలోని అచ్చుయ్యపేట, హై స్కూల్ వీధి, కుమ్మరిపేట, కోరాడ వారి వీధి, వాకాడ వారి వీధి, తుమ్మల వారి వీధి, రామాలయం వీధిలో తోట నరసింహం కుమార్తె ప్రసున్న, కోడలు తోట శ్రీనిధి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసి రాష్ట్రంలో నవరత్న పథకాల ద్వారా అభివృద్ధి చేసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధం అవుతున్నారని వారు అన్నారు. రాజకీయ పార్టీలు మేనిఫెస్టోను విలువలతో అమలు చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టో హిందువులు భగవద్గీత లాగా క్రైస్తవులు బైబిల్ ల్లా, ముస్లింలు ఖురాన్ లాగా ఎలాగైతే భావిస్తారో అలా మేనిఫెస్టోను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు రుణమాఫీ చేస్తానని నిరుద్యోగ భృతి ఇస్తానని,ప్రతి ఒక్కరి రుణాలు మాఫీ చేస్తానని వారికి ఇల్లు కట్టిస్తానని 650 వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి నుంచి క్రింద స్థాయి కార్యకర్త వరకు దొరికిన మేర దోచుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారికి ఇంటి వద్దకే నేరుగా వారికి ఖాతాలో సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. అవినీతి రహిత పాలన అందించి సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి మరోసారి మంచి మేనిఫెస్టోను విడుదల చేశారని అన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో హై స్పీడ్ లో ఫ్యాన్ గాలి వీస్తుందని మరోసారి అధికారంలోకి రాబోతున్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపికి దాసరి రమేష్ రాజీనామా



**గోకవరం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** గోకవరం మండలానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకుడు మండల సచివాలయ కన్వీనర్ దాసరి రమేష్ మంగళవారం వైఎస్ఆర్సిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గోకవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి విధి విధానాలు, పార్టీలో జరుగుతున్న అంతర్గత విషయాలు నచ్చకనే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. స్థానిక ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎవరైనా సర్ది చెప్పడానికి ప్రయత్నిస్తే వారి మాటలను స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదు అన్నారు. తోట నరసింహంకు జగ్గంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి లోకి కొత్తగా ఒక నాయకుడు కూడా పార్టీలో చేరలేదు అన్నారు. అదే తెలుగుదేశంలోకి ప్రతిరోజు వందలాదిమంది ప్రజలు టీడీపిలోకి జాయిన్ అవుతున్నారన్నారు. అప్పుడు మరి లోకల్ నాయకత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. కొత్తగా నాయకులను వైఎస్ఆర్సిపి లోకి సభ్యత్వం తీసుకోవడానికి ప్రయత్నిస్తే తోట నరసింహానికి చెప్పి ఆ ప్రయత్నాలను స్థానిక నాయకులు అక్కడే తుంచి వేస్తున్నానన్నారు. ఈ విషయం వైఎస్ఆర్సిపి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లిన తమ మాట పట్టించుకోవడంలేదని తమ ఏం చెప్పినా పక్కన పెడుతున్నారని అధిష్టానం వర్గం తమ వైఖరిని మార్చుకోకపోతే రానున్న కాలంలో వైఎస్ఆర్ సీపీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రమేష్ అన్నారు. ఇప్పటికైనా సరే వైఎస్ఆర్సిపి అధిష్టానం తమ మాటను లెక్క చేసి వైఎస్ఆర్సిపి అభివృద్ధికి కృషి చేసేలాగైతే తాము వైఎస్ఆర్సిపి రాజీనామాను ఉపసంహరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చింతల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**భువనగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా లోతుకుంట గ్రామంలో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి హాజరైనారు. ఈ సందర్భంగా ఇంటింటి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని బూర నరసయ్య గౌడ్ ని గెలిపించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో నడుస్తున్న ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారిని కలవడం జరిగింది. బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎన్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, జిల్లా కార్య వర్గ సభ్యులు పాక పుల్లయ్య, బచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్, లోడి లింగస్వామి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్కాకుల మాధవి, రంగా రేఖ, మహిళా మోర్చ కార్యదర్శి మందుల లక్ష్మి బూరుగు లాస్య, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కందుల తానిస గౌడ్ మండల ఉపాధ్యక్షులు డోగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేష్, మండల కోశాధికారి అప్పిశెట్టి సంతోష్, మండల కార్యదర్శులు మైసొల్ల మచ్చగిరి మండల నాగరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు రేగూరి అమరేందర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు జివెలిమినేటి వెంకటేశం, బీజేవైఎం మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి, దంతూరి అరుణ్, మహేష్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి

## కూసుమంచి రోడ్ షోలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కూసుమంచి లో నిర్వహించిన రోడ్ షో లో ప్రసంగించారు. మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని, ఆ పార్టీతో అంటకాగుతున్న బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఆరు గ్యారంటీలలో ఐదు అమలవుతున్నాయని, ఎవరికీ ఇబ్బంది రానీయమని అన్నారు. ప్రతి పేద రైతుకి రైతుబంధుని వారి అకౌంట్లో పడేలా చేసింది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలని పక్కాగా నెరవేరుస్తున్నామని, కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఆచరణలో చూపుతామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ అంతా నిర్వీర్యం చేసి. ఇప్పు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు అని విమర్శించారు. రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ ఖమ్మం అంటేనే కాంగ్రెస్ జిల్లా అని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జేపీ లకు బుద్ధి చెప్పేలా మన ఫలితం ఉండాలని కోరారు.కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో ఉండి పాలన సాగిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేనీ స్వర్ణకుమారీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు చేయాలని..



## కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

**భువనగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ చేసి నెల రోగులు గడుస్తున్నా త్వరగా కొనుగోళ్ల జరుగడంలేదని మండలంలోని సంగెం,వర్కట్ పల్లి గ్రామల రైతులు మంగళవారం భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా,రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులు గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెల రోజులుగా నిల్వ చేసి కొనుగోళ్లు జరుగక రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, అధికారుల నిర్లక్ష్య%శీ% వల్ల లారీలు సక్రమంగా సరఫరా లేకపోవడంతో ధాన్యం రవాణా కావడంలేదని,రవాణా అయినా ధాన్యాన్ని మిల్లుల యాజమాన్యులు హమాలీల కొరత వాళ్ళ దిగుమతులు చేయడంలేదని, మిల్లుల యాజమాన్యులు బస్తాకు 2,3 కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నారని,మిల్లు యాజమాన్యులు అదనంగా బస్తాకు 4,5 రూపాయలు వసూళ్లు చేస్తున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోని కొనుగోళ్లు వేగవంతం చేయాలని,మిల్లు యాజమాన్యాలను కట్టడి చేయాలని కోరారు.

# ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణంలోని ఇందిరా నగర్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఆయన స్థానిక పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను చూసి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. గత బీఆరెస్ ప్రభుత్వ అవినీతి, బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. ప్రచారంలో ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా శివకుమార్



**వలిగొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పట్టణ కేంద్రంలో బిజెపి భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మోర్చా నేతలకు నియామక పత్రాలు అందజేశారు. వలిగొండ బీజేవైఎం మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి వలిగొండ మండల యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం ను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా అవనగంటి శివకుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వలిగొండ మండల బీజేపీ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ తదితర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పవిత్రాత్మ పాఠశాలలో ఆణిముత్యం



**వలిగొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పవిత్రాత్మ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పొట్టిపల్లి గీతిక పదికి పది పాయింట్లు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం నిలిచి పాఠశాల ఘనతను చాటి చూపించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయంతి మాట్లాడుతూ కష్టపడి చదివితే వారికి ఫలితం ఎక్కడ పోదని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేస్తూ పాఠశాల కీర్తిని చాటినందులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం గీతిక తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణం

## పూజలు నిర్వహించిన ఎంపీపీ దంపతులు



**ముస్తాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎంపీపీ జనగామ శరత్ రావు భాగ్యశ్రీ దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అమ్మ వారి కరుణ కటాక్షం ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఆర్థికంగా ఎదుగుతూ గ్రామస్తులంతా అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా జీవనం కొనసాగాలని ఎంపీపీ శరత్ రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు,నాయకులు,పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల పదవ తరగతి పరీక్ష రాసి ఉత్తీర్ణులైన, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్ శిరీష నాయక్. ముఖ్యంగా ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు అధైర్యపడవద్దని, జీవితంలో గెలుపోటములు సహజమని క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె సూచించారు.**

*–నాగార్జునసాగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

# మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఈద్ మిలాప్ కు హాజరైన పట్నం సునీత రెడ్డి




**ఉప్పల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఉప్పల్ భాగాయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో ముస్లిం సోదరులతో ఈద్ మిలాప్ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి నిలుస్తూ వస్తుందన్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి



**కారేపల్లి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు సహకార సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ఇందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం

## సీపీఎం పార్లమెంట్ పరిధి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




**ఖమ్మం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డికి రాష్ట్రంలోని అన్ని స్థానల్లోకెల్లా అత్యధిక మెజారిటీ రావడం ఖాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. లౌకిక వాదాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కు మద్దతు పలికినట్లు తెలిపారు. గెలిచాక రఘురాం రెడ్డి ప్రతి కామ్రేడ్ కుటుంబానికి అండగా నిలుస్తారని తమ్మినేని అభయమిచ్చారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇండియా కూటమి సమష్టి లక్ష్యం కోసం కలిసి ముందుకు పోతున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులంతా వేదికపై అభివాదం చేసి జోష్ నింపారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం రాష్ట్ర నాయకులు పో తినేని సుదర్శన్, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చుతా పురంలో దగ్ధమైన వరి కుప్పలు



**గోకవరం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** గోకవరం మండలం లోని అచ్చు తాపురం గ్రామంలో వరికుప్పలు దగ్ధమైనాయి. గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు బత్తుల కృష్ణ తండ్రి కొండయ్యకు చెందిన ఎడ్లంక వాణి చెరువు వద్దనున్న రెండున్నర ఎకరాలలో పండించిన సాంబా రకానికి చెందిన సుమారు 100 కాటాలు వరి ధాన్యం పండిన వరి కుప్పలు పూర్తిగా దగ్ధమైనాయి. సకాలంలో స్పందించిన రైతు ఫైర్ స్టేషన్ కి, స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా ఫైర్ సిబ్బంది వచ్చినప్పటికీ ఫైర్ వాహనం వరికుప్పల దగ్గరికి వెళ్లే దారి లేక పోవడంతో బయటనే నిలిచిపోయాయి. దీనితో వరికుప్పలు పూర్తిగా దగ్ధమయ్యే వరకు చూస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరి కుప్పలు దగ్ధం అవడానికి గల కారణాలు తెలియ రాలేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతు బత్తుల కృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కృష్ణ ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

# వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి



**ఎటపాక, ఏప్రిల్ 29 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని గొల్లుగూడెం పరిసర ప్రాంతం లో వడదెబ్బ తో గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎటపాక గ్రామానికి చెందిన సిర్రా వీర్రాజు (38) తన గొర్రెలను మేకలను ఆదివారం రోజు మేతకు తీసుకొని వెళ్ళాడు. సాయంత్రం వరకు ఇంటి రాక పోవడం తో కుటుంబ సభ్యులు అన్ని చోట్ల తిరిగి వెతికినా ఎక్కడ అతని ఆచూకి లభ్యం కాలేదు. సోమవారం ఉదయం మళ్ళీ కుటుంబ సభ్యులు బంధువులు కలిసి అతని ఆచూకి కోసం గాలించగా కోళ్లగూడెం పరిసర ప్రాంతంలో ఎండ తీవ్రతో పొలంలో మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కూటమి అభ్యర్థి ఎంజీఆర్ ను గెలిపించు కుందాం





**శ్రీకాకుళం/పాతపట్నం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక కేఎస్ఎం ప్లాజాలో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి, పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి మామిడి గోవిందరావు హాజరయ్యారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు భారీగా హాజరయ్యారు. అందరం కలిసికట్టుగా పార్టీ నిర్ణయించినటువంటి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందరూ ప్రమాణం చేశారు. ఈ సమావేశానికి ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మాజీ జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు భారీగా హాజరయ్యారు.

## రాగిడి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**హబ్సిగూడ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి హబ్సిగూడ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

## సెల్ బే ఫోన్ షో రూం ప్రారంభం




**తూప్రాన్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో సెల్ బే ఫోన్ షోరూమ్ మంగళవారం ప్రారంభించారు. తూప్రాన్ మున్సిపల్ మండల పరిధి గ్రామాల ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని యాజమాన్యం తెలిపారు. అధునాతన కాలంలో అద్భుతమైన ఫోన్ లు సరసమైన ధరలకు ఫోను కు సంబంధిత పరికరాలు లభిస్తాయని ఇయంఐ. జీరో డౌన్ పెమెంట్ తో ఆధార్ ను అనుసందానం చేస్తు నూతన ఫోన్లు ఇవ్వడం జరుగుతుంది. షావోమి, సాంసంగ్, వివో, ఒప్పో, ఆపిల్ ఫోన్లు సరసమైన ధరలకు లభిస్తాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వివో జనరల్ మేనేజర్ సతీష్ భార్గవ్, షావోమి ఏ పి టి ఎస్. హెడ్ అన్వర్, ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్ బే టీం సభ్యులు, బ్రాండ్ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, కష్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో వైసిపి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం



**పలాస, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పలాస నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ పార్టీ ఎం.పి.అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి సీదిరి అప్పలరాజు సుడిగాలి పర్యటన చేశారు.మంగళవారం పలాస నియోజక వర్గం పూండి, గోవిందపురం ఇతర గ్రామాలలో ఇంటి ఇంటికి వైస్సార్సీపీ ఎన్నికలు ప్రచారం లో పాల్గొన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలన్నీ 99 శాతం పైగా అమలుచేసి పేదవారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసారాని అన్నారు. మళ్ళీ ఆ పథకాలన్నీ ఇలానే కొనసాగాలంటే మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ని,పలాస ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డా.సీదిరి అప్పలరాజును గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు, కన్వీనర్లలు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు, ఏఎంసి. చైర్మన్లు,కార్పొరేషన్ డైరెక్టర్లు,బూత్ కన్వీనర్లు, వివిధ హొదాలో గల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలవరం బాధితులను.. మోసం చేసిన వైసీపీ అభ్యర్థులు

- పోలవరం ప్యాకేజీ లక్షకు పైగా ఇప్పిస్తామన్నారు
- గెలిచిన తర్వాత రూపాయి కూడా ఇప్పించ లేకపోయారు
- కూటమి అభ్యర్థులను గెలిపించాలని వైస్ ఎంపీపీ విజ్ఞప్తి



**ఎటపాక, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంఎల్ సిలు ఇద్దరు ప్రజలకు మాయ మాటలు చెప్పి వారిని మోసం చేయడమే వారి రాజకీయం అని వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరావు విమర్శించారు. గత ఎన్నికలలో ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలు పెట్టించి పోలవరం ప్యాకేజీ లక్షా పదిహేను వేలు ముందు ఇచ్చిన రైతులకు మరలా ఐదు లక్షలు ఇస్తామని ప్రజలకు ఆశలు చూపి మాయచేసి ఓట్లు వేయించుకున్నారు. అని ఆరోపించారు. గెలిచిన తరువాత ఒక్క రూపాయి ఒక్క రైతుకు కూడా చెల్లించకుండా ముంపు ప్రాంతాల ప్రజలను మోసం వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది అని అన్నారు. మరలా ఇప్పుడు ప్రజలను ఓట్లు ఎలా అడుగుతున్నారని అన్నారు. ఈ ముంపు ప్రాంతంలో ఏ రైతుని కదిలించిన ,మోసపోయామని చెబుతున్నారు తప్ప మరొకటి ఏమి లేదు అని అన్నారు. వైసీపీ కి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎంఎల్ సి కలిసి ముంపు గ్రామాలలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను ఫోటోలను మీడియా కి చూపించారు. గత ఎన్నికల్లో మోసం చేసిన వారు మరలా ప్రజలను వంచన చేయడానికి వస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులు, మిరియాల శిరీష ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి అలాగే అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీతకు కమలం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి, అత్యంత మెజారిటీ తో గెలిపించి పోలవరం సమస్యలను నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేసుకుందామని, పిలుపునిచ్చారు.

# సీతక్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నేతలు



**ములుగు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ములుగు జిల్లా, మండలం బరిగలోనిపల్లి గ్రామంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కాయిత మొగిలి,కాయిత రాజు, రానబోయిన నారాయణ స్వామి,మాజీ ఉప సర్పంచులు కాయిత రాజయ్య, వైనాల రమేష్,పులి భద్రయ్య చిలుక సురేష్ తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలో జరుగన్న పార్లమెంట్ ఎన్నికలు పేదల కోసం కొట్లాడే రాహుల్ గాంధీకి, బడా వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. కాగా లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర నుండి పన్నుల రూపంలో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని సీతక్క అన్నారు. అంతేకాకుండా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, యువకులు, విద్యార్థులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి రాహుల్ గాంధీ కి తోడుగా పార్లమెంట్ కు పంపాలని మంత్రి సీతక్క అన్నారు.

# 3.5 కోట్ల విలువైన నగదు మద్యం స్వాధీనం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇటీవల వరుసగా నగదు,మద్యం,బంగారం, వెండి లాంటివి సీజ్ చేస్తున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల వేళ తనిఖీలు కూడా ముమ్మరం చేశారు. సోమవారం మధ్యాహ్నం విశాఖ నుంచి వస్తున్న ఒక ఏసీ బస్సులో రూ.28.50 లక్షలు నగదు దొరకడంతో, జిల్లాలో ఎన్నికల నోటిఫికేషన్ ముందు నుంచి ఇప్పటివరకు అక్రమంగా తరలిస్తున్న వాటిని ఏవేవి ఎంత మొత్తంలో స్వాధీనం చేసుకున్నారనే విషయాలు ఒక్కసారి పరిశీలిద్దాం. రూ.1.30 కోట్లు నగదు, రూ.1.36 కోట్ల విలువైన 3 కేజీల బంగారం సీజ్ చేయడం జరిగింది.నోటిఫికేషన్ వెలువడిన మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న వారి నుంచి రూ.1,30,18,920 నగదును సీజ్ చేశారు. రూ.50 వేలు కంటే ఎక్కువ మొత్తంలో నగదును తమతో పాటు ఎవరైనా తీసుకెళ్లాలంటే వాటికి సంబంధించి బ్యాంకుల నుంచి ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఆ నగదును సీజ్ చేసే అధికారం ఫ్లయింగ్ స్క్వాడ్ కు ఉంటుంది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తారు.అయితే అన్ని ఆధారాలు సమర్పిస్తే జిల్లాలోని గ్రీవెన్స్ కమిటీ దీన్ని రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఇక బంగారం విషయానికొస్తే 2,901 గ్రాముల బంగారాన్ని ఇప్పటివరకూ స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ.1,36,80,284 గా ఉంది.అలాగే 26,581 గ్రాములవెండినికూడా స్వాధీనం చేసుకోగా,దీని విలువ రూ.14,41,669 గా ఉంది. నగదు,మద్యం, గంజాయి వంటి అక్రమ రవాణా కేసులలో ఇప్పటివరకు 459 మందిని అరెస్టు చేయగా, 716 కేసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 7812 మంది వాలంటీర్ల రాజీనామా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎం.సి.సి-మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఉల్లంఘించిన ఘటనలు 93 చోటు చేసుకోగా వాటిలో 34 కేసుల్లో ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. 67 మంది ప్రభుత్వ ఉద్యోగులకు నోటీసులు జారీ చేయగా 39 మందిని సర్వీస్ నుంచి తొలగించారు. 17 మందిపై ఇంకా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే 7812 మంది గ్రామ, వార్డు వాలంటీర్లు తమ విధులకు రాజీనామా చేశారు. ఇంకా ఎంసిసి నిబంధనలు ఉల్లంఘించిన 26 మంది రాజకీయ నాయకులపై 17 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. వీటిలో వైఎస్ఆర్సిపి పై 10, టిడిపి పై 7 ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయి.

# రేవంత్ రెడ్డి పాలన అభినందనీయం

### మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**నారాయణపేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికలలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసన మండలి సభ్యులు బి.మోహన్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు పూల రవీందర్, మాజీ పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నారాయణపేట సివిఅర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుందని, ఆగస్టు పదిహేనవ తేది నాటికి, రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వంద రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ ల సమస్యలు పరిష్కారం అవుతాయని, ముఖ్యంగా రానున్న పే రివిజన్ కమిషన్ లో సుమారు ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులు ఇప్పించుటకు ప్రభుత్వంతో చర్చించామని పరిస్థితి ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మనోహర్ ప్రసాద్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు వకీల్ సంతోష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



**రామంతపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అభివృద్ధి నోచుకోని కాలనీల అభివృద్ధి చేస్తామని గడపగడపకు వెళ్లి భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ చేస్తున్న అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ ల గురించి వివరిస్తూ రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రామంతపూర్ లో మంగళవారం సత్య నగర్ శ్రీకాంత్ చారి నగర్ కాలనీ తదితర కాలనీలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి గెలుపులో ప్రచారం బాగంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామ్ రాజిరెడ్డి గరిక సుధాకర్ బీసీ సెల్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్యాల బాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రాల నరసింహ పూస సత్తయ్య, ముత్యాల చిన్న నరసింహ, రామంతాపూర్ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు జంగయ్య, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ షఫీక్, మొహమ్మద్ జిల్లు, మహమ్మద్ సయ్యద్, భాస్కర్, లఘుసాని శ్రీనివాస్ గౌడ్, పబ్బు గణేష్, మహిళా కాంగ్రెస్ మెంగా శోభ, జంగయ్య, విజయ్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అజీజ్ ఖాన్, మొహమ్మద్ షకీల్, నరసింహ, ఉదయ్, బేస్త బాలరాజ్, సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కిషన్ రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి కావ్య కిషన్ రెడ్డి బాగ్ అంబర్ పేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. న్యూ వినాయక నగర్, రాహత్ నగర్, మల్లికార్జున్ నగర్, రామకృష్ణ నగర్, ఎరుకల బస్తీ లో ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

*-బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

## పదిలో పదికి పది సాధించిన విద్యార్థిని



**ఏటూరు నాగారం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన శీరం బిందు సాయిలత అనే విద్యార్థిని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ2024 ఏప్రిల్ 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జిపిఎ సాధించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మంచి మార్కులు సాధించినందుకు గాను ఆ పాఠశాల అధ్యాయపకులు అభినందించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న సాయిబాబా దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల ప్రభాకర్, సతీష్ లు విద్యార్థిని ఇంటికి వెళ్లి దేవాలయ కమిటీ తరఫున బిందుసాయిలతకు స్వీట్ తినిపించి అభినందించడంతో పాటు తల్లిదండ్రులను పొగిడారు.

## పెబ్బేరులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**పెబ్బేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పెబ్బేరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగులకు సన్మానం



**గోదావరి ఖని, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రామగుండం ఏరియా 1 జీఎం కార్యాలయం, పర్సనల్స్ డిపార్ట్మెంట్లో డిప్యూటి సూపరిండెంట్ గా సుధీర్ఘకాలం వివిధ సేవలందించి మంగళవారం పదవి విరమణ పొందిన చందురి మల్లేశ్వరిని ఆర్జీ -1 జియం కార్యాలయం సమావేశ హాలులో జిఎం చింతల శ్రీనివాస్ ఆద్వర్యంలో చందురి మల్లేశ్వరిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భముగా జిఎం మాట్లాడుతూ చందురి మల్లేశ్వరి క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలారని, పదవి విరమణ అనేది అనివార్యమని శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, డిజియంలు రాజం, ధనలక్ష్మి భాయి, ఏఐటియుసి ప్రతినిది రాజు, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, పివోఏ దేవాచారి జిఎం ఆఫీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి ఖని కళాకారులకు గోవాలో అవార్డులు



**గోదావరి ఖని, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** గోదావరిఖనికి చెందిన పలువురు కళాకారులు గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో నేషనల్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహ ఆర్ట్స్ అకాడమీ ఏప్రిల్ 26 నుండి 29 వరకు గోవాలోని రవీంద్ర భవన్ లో నిర్వహించిన జాతీయ నృత్యోత్సవాలలో ఖనికి చెందిన కళాకారులు బోడకుంట వెంకటరాజం, సిరిపురం శ్రీనివాస్, తిప్పబత్తిని అంజిబాబు, మామిడిపల్లి రాజబాబు, నరాల తిరుమలయ్య, సీసీసీ కార్నర్ కు చెందిన గజెల్లి రాజలింగు, మండల రమేష్, జీడి శ్రీనివాస్, ముఖ్య అతిథిగా విచ్చేసిన గోవా మేయర్ బాబు కురాడి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే నాగరాజు చేతుల మీదుగా నేషనల్ ఐకాన్ అవార్డులను అందుకున్నారు. స్థానిక కళాకారులు గోవాలో అవార్డులు అందుకోవడంపట్ల గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనకం రమణయ్య, మాదరి వాసు, సోగాల వెంకటి తదితరులు అభినందనలు తెలిపారు.

# మైనారిటీల సంక్షేమానికి.. తెలుగుదేశం బాధ్యత తీసుకుంటుంది

### ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం

### టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆత్మీయ సమావేశం మంగళవారం మండలంలోని ముఖ్యమైన మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో పులివర్తి సుధా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు నాగూర్ భాష,లతీఫ్, ఇలియాస్, బాబు,జిలాని భాష,షరీఫ్,షాజహాన్ భాషలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ముస్లిం మైనార్టీ సోదరులకు ఎన్నో పథకాలను తీసుకువచ్చి వారి అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. అయితే ఈ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముస్లింలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని,సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ముస్లిం సోదరులు పది సంవత్సరాల కాలం అధికార పార్టీ ఎమ్మెల్యే వెంట ఉండి ఆయన చెప్పిన పని అంతా చేస్తే, మాకు ఎలాంటి పదవులు గాని అభివృద్ధి గాని చేయలేదని ఆరోపించారు. కనీసం ఈ పది సంవత్సరాలలో మండలంలో ఉన్న నీటి సమస్య రోడ్లు డ్రైనేజీలు వంటి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ముస్లిం సోదరులంతా ఐక్యమత్యంగా కలిసి టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని భారీ మెజారిటీతో విజయం సాధించడానికి ముస్లిం సోదరులంతా ఏకమైతే సాధ్యమవుతుందని అన్నారు. వారిని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేసి పులివర్తి నాని విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి,నంగా పద్మజా రెడ్డి,జనసేన పార్టీ కార్యదర్శి నాజీర్ లు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పరిపాలన కాలంలో పోలవరం,రాజధాని నిర్మాణం,రైల్వే జోన్,ముఖ్యమైన విద్యాసంస్థలు,ఉద్యోగ అవకాశాలు,పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు.జాబ్ క్యాలెండర్ అమలు చేయకుండా అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజలపై పన్నుల భారం మోపి బాధని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నల్ల చట్టాల బిల్లులు తయారు చేయడానికి అండగా ఉన్న అధికార పార్టీ ప్రభుత్వం ఈరోజు బయటకు వచ్చి ఎన్.ఆర్.సి,ఎసిసి చట్టాల వల్ల ముస్లింలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని విష ప్రచారాలను చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం జనసేన పార్టీలు బిజెపితో పొత్తు పెట్టుకుంటే రాష్ట్రం మునిగి పోయినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని ముస్లిం సోదరులు గుర్తించి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రమణయ్యగారిపల్లిలో కొంతమంది ముస్లిం సోదరులు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మల్కాజ్గిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి



**మేడ్చల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఎవరెన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుండి మేడ్చల్ లో పలు కాలనీల మీదుగా వివేకానంద విగ్రహం వరకు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో సునీతా రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తరపునుండి ఎమ్మెల్యేలు ఎవ్వరూ లేరని తనను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవకపోతే 10 సంవత్సరాల అభివృద్ధి ఆగిపోతుంది అని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి అభివృద్ధికి తోడుపడలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ లు చాపరాజు, దేవా కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుకర్ యాదవ్, శ్రావణ్, స్వామి యాదవ్, రాఘవేందర్ గౌడ్, వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనంపై వ్యాసరచన పోటీలు



**బాగ్ లింగంపల్లి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ధరిత్రి దినోత్సవం జూన్ -5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పుర స్కరించుకొని 16 సంవత్సరాల లోపు విద్యార్థులకు 'భూమిని-ప్రకృతిని ఎలా సంరక్షించుకోవాలి' అన్న అంశంపై వరల్డ్ వైడ్ ఆన్లైన్ చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య, గౌరవాధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ 0 నుంచి 5వ తరగతి, 6నుంచి 10వ తరగతి వరకు జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ఇంటివద్దే తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల సహకారంతో పోటీలో పాల్గొనవచ్చుని, పూర్తిచేసిన చిత్రాలు, వ్యాసాలు మే 25 లోపు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా పంపాలని వారు కోరారు. చిత్రం (పెయింటింగ్) అయితే ఒక పేజీలో, వ్యాసం అయితే రెండు పేజీల కు మించకూడదని, ప్రపంచ వ్యాప్తంగా ఎవరైనా పోటీలో పాల్గొనవచ్చన్నారు. ఒక్కో విభాగంలో 1st, 2nd, 3rd ప్రధాన బహుమతులతో పాటు అదనంగా మరో 10 మందికి కన్సొలేషన్ బహుమతులను అందించనున్నాము. విజేతలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్-5) సందర్భంగా బహుమతుల ప్రదాన వేడుక "గ్రీన్అవార్డ్స్-2" కార్యక్రమం హైదరాబాద్ లో జరుగు తుందన్నారు.

## ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### నాజా జాతీయ అధ్యక్షులు బుద్ధారం మురహరి



**పెబ్బేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థవంతంగా, సవ్యంగా కొనసాగాలంటే జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని (నాజా)నాన్ అక్రిడిటేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు బుద్ధారం మురాహరి అన్నారు.మంగళవారం పెబ్బేరు మండలంలో ఇటీవలే నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు జి.బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరుశరాముడు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ జర్నలిస్టులు బి.రమేష్,శ్రీనివాసులు, సభ్యులను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారిని సన్మానించారు.అధ్యక్షుడు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ తరఫున డాక్టర్ బుద్ధారం మురహరికి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 40, 50 ఏళ్ల జర్నలిజంతో పోల్చుకుంటే నేడు ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. రానురాను ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు సోషల్ మీడియా వ్యవస్థ పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో జర్నలిస్టుల పాత్ర ఎలా ఉండాలి, వార్తలు రాసే సందర్భంలో అంశాన్ని ఎలా తీసుకోవాలి. నిజాయితీగా విషయాన్ని ఉన్నది ఉన్నట్టుగా ఎలా రాయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్ కుమార్, అతిక్ పాష,శివ,గాడిమూడి మన్యం,తరుణ్ ఉమా శంకర్, బోరింగ్ శ్రీనివాసులు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన గురుకుల బాలికలు



**పెబ్బేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పెబ్బేరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ అనుకర్ణ తెలిపారు. 10/10 జీపీఎ తో ఇద్దరు విద్యార్థినిలు జి.తేజస్విని,పి.రక్షిత ఉత్తీర్ణత సాధించి మండల టాపర్లుగా నిలిచారని తెలిపారు. పాఠశాల మొత్తం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా మండలంలో మొదటి స్థానంలో నిలిచామని చెప్పారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు

### రామగుండం పోలీస్ కమిషనర్

### ఎం.శ్రీనివాస్



**గోదావరి ఖని, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు మే 1వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## బిజెపిని గెలిపించాలని కార్పొరేటర్ ప్రచారం



**నల్లకుంట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నల్లకుంట లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆమె పార్టీ నాయకులు నర్సింగ్ రావు, లక్ష్మణ్, కేజే బాబులతో కలిసి మాట్లాడారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపీగా, కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని తెలిపారు. నల్లకుంట డివిజన్ లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి బొట్టు కార్యక్రమం, కార్నర్ మీటింగ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు నల్లకుంట డివిజన్ లోని ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా, విజ్ఞాన్ పూరి, మయూరి లైన్, బాబా కిరానా స్టోర్, బ్రాహ్మిన్ హాస్టల్, హనుమాన్ టెంపుల్, రత్న నగర్, గోల్నాక మార్కెట్, బడా గణేష్, సెయింట్ అన్నాస్ హై స్కూల్, హనుమాన్ టెంపుల్ తదితర ప్రాంతాల్లో కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మీటింగ్ లలో బిజెపి ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. దేశం కోసం బిజెపికి ఓటు వేయాలని, ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు తెలిపాలని కార్పొరేటర్ అమృత పిలుపు నిచ్చారు.

# ప్రత్యేక హెూదా కోసం కాంగ్రెస్ ను గెలిపించండి

### కాంగ్రెస్ అభ్యర్థి కనుపర్తి శ్రీనివాసులు



**చంద్రగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువులో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కనుపర్తి శ్రీనివాసులు(వాసు) ఇంటింటి ప్రచారం,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పఠాన్ మస్తాన్ భాష,నారాయణ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో కలిసి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హెూదా తీసుకొచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, రాష్ట్రంలో నేటి ప్రాజెక్టులు,పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని అన్నారు. అధికారం చేపట్టిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ,పేద కుటుంబంలోని ఒక మహిళకు నెలకు 8,833 రూపాయిలు అందిస్తామని,వృద్ధులకు,వితంతువులకు 4 వేలు పెన్షన్, వికలాంగులకు 6 వేలు పెన్షన్,పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలతో ఇళ్ల నిర్మాణం,కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మే 13వ తేదీన మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వాసుని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

### రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**గోదావరి ఖని, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలనిరామగుండంపోలీస్కమీషనర్ఎం.శ్రీనివాస్ ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసిన నలుగురు ఎస్ఐలు పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం పోలీస్ కమీషనరేట్ లో ఏర్పాటుచేసినకార్యక్రమంలోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టి. విక్టర్ 1981 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 42 సంవత్సరాల ఆరు నెలల సర్వీస్, ఎన్.సురేందర్ 1983 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల 9 నెలల సర్వీస్, టి.గంగరాజు గౌడ్ 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీస్, ఎన్.లింగన్న 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల ఒక నెల సర్వీస్ పోలీసు శాఖలో అమూల్యమైన సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, ప్రేమ్ కుమార్, ఏఓ అశోక్ కుమార్, సూపరింటెండెంట్లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



### విద్యార్థులను సన్మానించిన ఎంపీడీఓ

**ముస్తాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు. మంగళవారం వెలువడిన పదో తరగతి 2024 ఫలితాల్లో ముస్తాబాద్ మండలం చక్కటి ఫలితాలు సాధించడం జరిగిందని మండల విద్యాధికారి భూక్య బాన్నాజీ ఒక ప్రకటనలో తెలిపారు.జీ పి ఏ 10 కి10 జిపిఏ నలుగురు విద్యార్థులు సాధించారు.9.పైన సుమారు 60 మంది విద్యార్థులు సాధించారు. మండలం మొత్తం 537 విద్యార్థులు పరీక్ష రాస్తే 535 మంది మొత్తం 99శాతం ఉత్తీర్ణత సాధించారు. 14 పాఠశాలలకు గాను 12 పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు.తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల నామపూర్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పోతుగల్ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 28 ఉత్తీర్ణత శాతం వంద అత్యధిక జీపిఏ ఉమర్ ఉమాన్ 9.3 మనోహర్ 9.2 అభిరామ్ 9.2 మిగితా విద్యార్థులు 9 లోపు ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాల మొత్తం 99 విద్యార్థులు పరీక్ష రాయగా,99 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. ఆదర్శ పాఠశాలలో 10 కి 10 వచ్చిన శివమణి, లహరిక, వేరొనిక జిల్లా పరిషత్ పాఠశాల బదనకల్ కు చెందిన ప్రణవి విద్యార్థులను ఎంపీడీవో భాస్కర శర్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సోల్వో ఇండస్ట్రీలో ప్రమాదం: ఒకరి మృతి



**కీసర, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో ఉన్న ఎక్సప్లొజివ్స్ తయారుచేసే సాల్వో ఇండస్ట్రీస్ లో గల డి37 బ్లాక్ సెప్టిక్ యాసిడ్ ప్లాంట్లో ప్రమాదవశాత్తు ప్రేలుడు సంభవించి డి37 బ్లాక్ మొత్తం నేలమట్టం అయ్యినది. ఈ ప్రమాదం జరిగే సమయంలో డి37 బ్లాక్ సెఫ్నిక్ యాసిడ్ ప్లాంట్లో ఆపరేటర్ గా పనిచేస్తున్న బీహార్ వాసి సోనుకుమార్ ఎస్/ఓ జయరామ్ (23) ప్లాంట్ లోపలే ఉండగా ప్రమాదం జరగడంతో మృత్యువాత పడ్డారు. ఎలాంటి ఆనవాలు కూడా లభించలేదు. ఈ విషయంలో సోను కుమార్ పెద్దమ్మ కల్పనదేవిద్వారావిషయం తెలిసింది. వాటి వివరాలు సోల్వో ఇండస్ట్రీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తన బావమరిది కొడుకు చనిపోయాడని స్థానిక కీసర పోలేసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రమాదానికి గల కారణాల గురించి త్వరలో దర్యాప్తు చేసి నిజ నిర్ధారణ చేయడం జరుగుతుందనీ కీసర పోలీస్ స్టేషన్ సిఐ వెంకటయ్య తెలియజేశారు.

# కృష్ణుని పాలెంలో వైసీపీకి షాక్



### జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో భారీగా చేరికలు

**గోకవరం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** సార్వత్రికల ఎన్నికల దగ్గర పడుతున్న వేళ వైసిపి డీలా పడుతుంటే టిడిపి మాత్రం కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సారధ్యంలో దూసుకుపోతూ ఉంది. దానికి నిదర్శనం ఇటీవల కాలంలో గోకవరం మండలంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరికలే కారణం.ఇందులో భాగంగా మంగళవారం కృష్ణుని పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో మాజీ ఎంపీటీసీ చింత విజయలక్ష్మి సుబ్రహ్మణ్యం తన అనుచరులతో టీడీపీలో చేరారు. ఇదే గ్రామంలో పార్టీ ఆవిర్భావం నుండి జెండా పట్టుకొని, కరుడగట్టిన వైసీపీ నాయకుడిగా పేరేందిన బోలగుండ వెంకటేశ్వర్రావు టీడీపీ లో జాయిన్ అయ్యారు. వీరితో పాటుగా యువ నాయకులు జడిమేను భరణి, పొట్నూరి అచ్చారావు,చింతా వివేక్, చైతన్య, బంటుమిల్లి సురేష్,ఉరుం సీతయ్యతో 20మంది వైసీపీని వీడి టీడీపీ లో జాయిన్ అయ్యారు. అలాగే గోకవరంలో వైసీపీ నాయకుడు దాసరి సతీష్ తన అనుచర గనంతో జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

## ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల పదవీ విరమణ

### సన్మానించిన మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్



**మేడ్చల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** మేడ్చల్ బస్ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు పదవి విరమణ పొందిన సందర్భంగా మేడ్చల్ ఆర్టీసీ డిప్పో డిఎం సుధాకర్ మాట్లాడుతూ జి.లక్ష్మయ్య,శ్రీనివాస్ గత 37 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ బాధాకరమని అన్నారు. వారి సేవలు ఆర్టీసీలో మరువలేము అన్నారు. భవిష్యత్తులో కూడా వారు మంచి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మేనేజర్,డిపో సిబ్బంది వారిని శాలువాతో సత్కరించి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మాందాపురం గ్రామం మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నుండి 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

*-భువనగిరి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

## జడ్పీ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత



**కోదాడ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని గూండ్రియాల గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ల్లో అనంతగిరి మండలం గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 22 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు.కాగా అంగడాల రమ్య 9.8,మోత్కూరి దివ్య శ్రీ 9.7 జిపిఏ సాధించి మండలం లో అగ్ర స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు.గణితం 10 మంది 10 కి 10 గ్రేడ్ లు పొందడం గమనార్హం. కాగా విజేత లను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు అభినందించారు.

## బిజేపీలో చేరిన మాజీ సర్పంచ్



**అడ్డగుదూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ మాధాను చిన్నప్ప తుంగతుర్తిలో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర్లు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు నసుబోతు సైదులు, మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి,మండల మాజీ అధ్యక్షులు మేకల ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో అపశృతి

### సెంట్రింగ్ పని చేస్తూ పైనుండి పడి కార్మికుడి దుర్మరణం

### గుత్తేదారుపై కేసు నమోదు



**అంబర్ పేట, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. ఫ్లైఓవర్ పై భాగంలో సెంట్రింగ్ పని చేస్తూ పశ్చిమ బెంగాల్ కి చెందిన ప్రబీర్ సర్దార్ (22) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు పై నుండి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో సర్దార్ తలకు తీవ్ర గాయం కావడంతో అంబర్ పేట పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సర్దార్ మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన యాజమాన్యం పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## కేటీఆర్ తో దూసరి భేటీ



**గోల్నాక, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో ఆ పార్టీ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం సమావేశ మయ్యారు. కేటీఆర్ పిలుపుమేరకు బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో దూసరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని కేటీఆర్ దూసరికి సూచించారు. గోల్నాక డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేపట్టి అన్ని వర్గాల ప్రజలను కలిసి గత ప్రభుత్వంలో హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దూసరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పద్మారావు గౌడ్ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన సతీమణి కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు శ్రీనివాస్ గౌడ్ కేటీఆర్ కు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలతో మోసపోవద్దు

## మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ప్రజలకు మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకున్నారని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ వారి మాయ మాటలకు మరోసారి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండల పరిధిలోని నల్లగా, కాసింపూర్, మంతటి గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నష్టపోతున్న ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఆనాడు ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం సాధించుకున్నామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం అమలు చేయక పోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాటలతో విరుచుకుపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు సకాలంలో అందేదని పేర్కొన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా, ఆరు గ్యారంటీ పథకాలు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించకపోవడం విడ్డూరమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో తిరిగితే సంక్షేమ పథకాలపై తిరగబడాలని ప్రజలకు సూచించారు. బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వేషాలు మార్చే మనిషి అని పేర్కొన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ఓటు వేస్తే వ్యర్థమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేస్తే మరోసారి మోసపోవడం ఖాయమని తెలిపారు. కావున వచ్చేనెల మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్, వైస్ ఎంపీపీ అన్నపూర్ణ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజు రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ గౌతం, అంజిలయ్య, కృష్ణ, సునీల్ ప్రసాద్, తాహెర్ బాండ్, తదితర టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్ళలో మహిళ మోర్చా సదస్సు



## బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని తీర్మానం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మళ్ళీ నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ లోని బిజెపి కార్యాలయంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ మహిళా మోర్చ సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఇందిరా అధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు. మహిళలే కీలక పాత్ర పోషించి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని నరేంద్ర మోడీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించి చెప్పాలని అన్నారు.రానున్న వారంలో చేవెళ్ళ పార్లమెంట్ లో మహిళ మోర్చ సదస్సు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఈ సదస్సుకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వనితా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు నాగమణి, డాక్టర్.అనురాధ, డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు,డివిజన్ అధ్యక్షులు జి. పద్మావతి,ఉమా, శివలీల,కుమారి,సరితా రెడ్డి,స్వప్నా రెడ్డి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో.. ఎస్టీ హాస్టల్ విద్యార్థుల సత్తా

**డోర్నకల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య అందించడంతో తెలంగాణ గిరిజన వసతిగృహం విద్యార్థులు వార్డెన్ స్వామి పట్టుదల క్రమశిక్షణతో వంద శాతం ఉత్తీర్ణులు అయ్యారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలు తెలపడంతో డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని గిరిజన వసతి గృహ విద్యార్థులు 26 మంది పరీక్షలు రాయగా 26 మంది పాస్ అయ్యారు, ఈ సందర్భంగా వార్డెన్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి విద్యార్థి పై దృష్టి సాధించి రోజు హాస్టల్ లో స్టడీ హవర్స్ నిర్వహించి మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయడంతో 100 శాతం ఫలితాలు వచ్చాయని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని, ఉన్నంతమైన చదువులు చదివిన ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తూ డిజిటల్ విద్య బోధన అందిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకోవాలని పదో తరగతిలో మంచి మార్కులతో 100 శాతం రిజల్ట్ చూపించిన హాస్టల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉన్నతమైన చదువులకు ఎదగాలని కోరారు.




# గురుకుల బాలికల పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత

## ప్రిన్సిపల్ ఇఫత్ జహన్



**తాండూరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ సమీపంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాలికలు 92 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఇఫత్ జహాన్ సంతోషం వ్యక్తం చేశారు. దీంతో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ జహీర్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ ఇఫత్ జహాన్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇఫత్ జహన్ మాట్లాడుతూ పాఠశాల టాపర్లుగా ఆసిమా బేగం 9.3జి.పి.ఏ సాధించిందని, అదేవిధంగా మాయేరా మోహ్వీన్ 9.3 జిపిఏ సాధించారని, షైస్తా జాంగిర్ 9.2 జి.పి.ఏ సాధించారని వివరించారు. తమ పాఠశాలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వించదగ్గ విషయమని వెల్లడించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో బాలికల తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపల్ ఇఫత్ జహాన్ ను, కార్యదర్శిని, ఉపాధ్యాయ బృందాన్ని, ప్రధాన కార్యాలయ అధికారులను, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీవీఎంసీ మేయర్ ఇంటింటి ప్రచారం




**విశాఖపట్నం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రజలకు అందుబాటులో ఉండే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మంగళవారంఇంటింటిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జీవీఎంసీ ఒకటో వార్డు చక్కెరవలసలో కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి, రామునాయుడుతో కలిసి మేయర్ ప్రచారం నిర్వహించారు. తగరపువలస సమీపంలో జరిగిన ప్రచార యాత్రలోనూ ఆమె పాల్గొనే మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే మొహం చూపించే వ్యక్తి కన్నా నిత్యం కనిపించే భీమిలి వైసీపీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని గెలిపించాలని, మనం పని మీద వెళ్తే గంటల కొలదీ వేచి చూసే మనిషి కన్నా మన కోసం ఎదురు చూసే వ్యక్తి అవంతి అని ఆయన్ను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపిద్దామన్నారు. అవంతి మాట్లాడుతూ సీఎం జగన్ చొరవతో ఈ ప్రాంతం ఇప్పటికే ఎంతో అభివృద్ధి జరిగిందని, మళ్లీ జగనన్నను సీఎం చేస్తే ఇంకా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు.

## సాయిరాం విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లోని సాయిరాం కాన్వెంట్ స్కూల్ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించగా, వడ్ల క్షేత్ర గాజుల భావన, పాఠశాలలో 10/10 జీపీఏ, 9.7,9.5, జీపిఏ సాధించిన విద్యార్థులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, సాయిరాం కాన్వెంట్ స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారని, కష్టపడి విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషిస్తారని, ఈ సందర్భంగా ఉత్తీర్త సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాయిరాం రెడ్డి, ఇంచార్జ్ మానసా రెడ్డి, యాకూబ్, బీఆర్ఎస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలే స్కూల్లో వంద శాతం ఉత్తీర్ణత




**తూప్రాన్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మెదక్ జిల్లా తూప్రాన్ లో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిభా బాపులే స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కీర్తన స్నేహ అనే ఇద్దరు విద్యార్థినిలు 10/10 జిపిఏ సాధించినట్లు తెలిపారు. 8 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించినట్లు వారు వివరించారు. పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులైనందుకు ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందిస్తూ భావితారాలకు మీరే పునాదులని కితాబిచారు. టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పిల్లల్ని అభినందించారు.

## కేటీఆర్ ను కలిసిన బోడుప్పల్ నేతలు



**మేడిపల్లి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును బీఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈ ఎన్నికల్లో మోసపూరిత పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పేలా గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో కార్యకర్తలందరు ప్రజలకి వివరించాలని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అన్నారు. త్వరలో మళ్ళీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేసీఅర్ నాయకత్వంలో కీలకంగా మారడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ జడ్పీటీసీ శైలజ



**మేడ్చల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** గత కొన్ని నెలలుగా బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి గత ప్రభుత్వం ఆదేశించిన పనులను పూర్తి చేశారు. అయినా ఆమెకు ఆ పార్టీలో సముచిత స్థానం కల్పించి ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడంతో టిఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, నందా రెడ్డి, మోహన్ రెడ్డి, మల్లిఖార్జున్ ముదిరాజ్ సమక్షంలో సోమవారం రాత్రి బిజెపి కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఇక నుంచి పార్టీ అభివృద్ధి కోసం మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా మేడ్చల్ మండల మాజీ జడ్పీటీసీ జేకే శైలజ పేర్కొన్నారు.



హైదరాబాద్ లోక్ సభ బిజెపి అభ్యర్థి మాధవి లత మంగళవారం తన పరిధిలోని మంగళ్ హాట్ గోషామహల్ దత్తాత్రేయ నగర్ తదితర ప్రాంతాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాతబస్తీ అభివృద్ధి మైనారిటీల సంక్షేమంపై ప్రసంగించారు.

*-చార్మినార్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

## వైసీపీ తోనే గాజువాక శిష్టకరణాలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** విశాఖ లో రాబోవు ఎన్నికలకు వై సి పి తోనే ఉంటాం అని శిష్టకరణాలు ముక్త కంఠం తో తెలిపారు. గాజువాకలో జరిగిన శిష్ట కరణ ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిది గా అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాజశాసనం చేసే కరణలు నాకు రాజా శాసనం చేసే అవకాసం ఇవ్వాలి అని అన్నారు. అలానే అధికారం కు రాగానే ఈ సామాజిక వర్గం కు ప్రధాన కార్పోరేషన్ లో చైర్మన్ పదవి ఇప్పిస్తను అని అన్నారు. ఈ సమావేశం లో అనుష పట్నాయక్, మంత్రి శేఖర్, చంద్ర మౌళి, మహంతి, ప్రశాంతి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**భూపాలపల్లి,ఏప్రిల్30 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ పక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియింక దూరం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.

## మత్తు ఇంజెక్షన్లు తరలిస్తున్న దంపతుల అరెస్ట్

**విశాఖపట్టణం,ఏప్రిల్30(నిఘా న్యూస్):** ఎంవీపీ పోలీసు స్టేషన్ పరిధిలో భారీగా మత్తు ఇంజక్షన్లను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గుర్తించి సీజ్ చేసిన ఘటన మంగళవారం జరిగింది. ఒడిశా కొరఫుట్ నుండి మత్తు ఇంజక్షన్లను తరలిస్తున్నట్లు ముందస్తుగా అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. మద్దిలపాలెం బస్సు డిపోలో ఇద్దరు భార్యాభర్తలను అరెస్టు చేశారు. వారివద్ద 580 మత్తు ఇంజక్షన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఎంవిపి పోలీసులకు అప్పగించారు. మత్తు ముఠా బాగోతం గుట్టు రట్టయిందని పోలీసులు తెలిపారు.

## వైసిపిలో ఓటమి భయం

### ఉగ్రవాదులను మించి సైకోల కుట్రలు

### ఆళ్లూరు ప్రచారంలో చంద్రబాబు

**నంద్యాల,ఏప్రిల్30(నిఘా న్యూస్):** వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం ఆళ్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత మాట్లాడుతూ సైకోగాళ్ల కుట్రలు ఉగ్రవాదుల కంటే మించిపోయాయని విమర్శించారు. టీడీపీ – జనసేన – బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని ఎన్నికల్లో జనసేనను డామేజ్ చేసేలా 54 నియోజకవర్గాల్లో గ్లాస్ ప్లంబర్ గుర్తు స్వతంత్ర అభ్యర్థులకు వచ్చేలా వైసీపీ కుట్రలు చేసిందని ఆరోపించారు. వైసీపీ వాళ్లు వివిధ వేషాల్లో వచ్చి కన్ఫ్యూజ్ చేస్తారని.. వారి మాటల్ని నమ్మవద్దని కోరారు. మారీచుడు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనే సత్తా ఉందని... వైసీపీ కుట్రలను సాగనివ్వమని స్పష్టం చేశారు. మాండ్ర శివానందరెడ్డికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మళ్లీ నందికొట్కూరు వస్తానని... విజయోత్సవాలు జరుపుకుందామని అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మైనారిటీ మహిళల ఆత్మీయ సమ్మేళనం



- **కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలి**
- **మాజీ హోం మంత్రి మహ్మద్ ఆలీ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని మాజీ హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. నియోజకవర్గం మైనార్టీ మహిళల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం రాజేంద్రనగర్ డివిజన్ అసన్ నగర్, హెచ్.సి.ఎఫ్,ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సలీం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల పుట్టం పురుషోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ బిజెపి పార్టీలు మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని,ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం ప్రజలు గుర్తించారని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవి విరమణ వ్యక్తి కే కానీ వ్యక్తిత్వానికి కాదు



### అర్థ గణాంక శాఖ సంచాలకులు దయానంద్

**బాలాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ వ్యక్తి కే కానీ వ్యక్తిత్వానికి కాదని అర్థ గణాంక శాఖ సంచాలకులు దయానంద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించే గీతాంజలి పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ 37 సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతల నుండి పదవి విరమణ తీసుకుంటున్న గీతాంజలి ఎంతో నిబద్ధతతో పని చేసిందన్నారు. ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని, విరమణ అనంతరం వారి సేవలు సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని కోరారు. అనంతరం హైదరాబాద్ ముఖ్య ప్రణాళిక అధికారి డాక్టర్ ఎన్. సురేందర్ మాట్లాడుతూ గీతాంజలి విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండేదని అని అన్నారు. ఆమె వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, టీఎన్జీవో సంఘం కార్యదర్శి హరికృష్ణ, టి జి ఓ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, డివై ఎస్ ఓ లు ఆనంద్, మనోహర్, అరుణ,ఉమ మహేశ్వరి, ప్రమీల, ఎంపిఎస్ఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలు ఉన్న వ్యక్తుల అరెస్టు

### కేసు నమోదు చేసిన ఇన్వెక్టర్ అంజిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పేలుడు పదార్థాలు కలిగి ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన ఘటన మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా , అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని సద్దుపల్లి గ్రామంలో కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, అక్రమంగా ప్రేలుడు పదార్థాలని ఉపయోగిస్తూ బ్లాస్టింగ్ చేస్తున్నారని మంగళవారం నమ్మదగిన సమాచారం రాగా, వెంటనే ఎస్ ఐ డి .సునిల్ కుమార్ సిబ్బందితో అట్టి స్థలనికి వెళ్ళి అక్కడ అక్రమంగా పేలుడు పదార్థాలతో ఉన్న ఏడుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారి పేర్లు గూడూరు జగన్ రెడ్డి సద్దుపల్లి, మోపూరు బాబు, వల్లెపు బాలరాజు, ఎరగదిళ్ళ వెంకటేష్, ముకేష్ సేన్ , గురుచరణ్ కేవత్, సందీప్ కేవత్. అనంతరం ఎస్ ఐ సునిల్ కుమార్ వారి ఆదినంలో ఉన్న జెలిటన్ స్టిక్స్ (42), డెటొనేటర్స్ (27), మెగ్గర్ బాక్స్ (01), అమ్మీటర్ (01), మ్యాన్ ప్యాక్స్ 04, రెండు కంప్రెసర్ ట్రాక్టర్స్, వైర్ బిండల్స్ (03)ను పోలీసులు స్వాధీనం చేసుకుని ఆ ఏడుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి వారిపై కేసు నమోదు చేయగా ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి కేసును దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పేదింటి బిడ్డ నీలం మధును ఆశీర్వదించండి

### పేదల కోసం ఫక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తా



**సంగారెడ్డి, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మెదక్ ఎంపీ అభ్యర్థి నిలం మధు అన్నారు. మంగళవారం సదాశివపేట కొండాపూర్ మండలాల్లో విసృతంగా ఎన్నికలో ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా సదాశివపేట పట్టణం గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెద కుటుం బలో జన్మించి ఓ వార్డు మెంబర్ సర్పంచ్ జెడ్పీటీసీ ఎమ్మెల్యే గా పోటీ చేసి నేడు ఎంపి అభ్యర్థి గా మీ ముందు ఉన్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్మల జగ్గారెడ్డి ఆశీర్వాదం తో ఎంపీగా పోటీ చేస్తున్నానని అన్నారు. పెదలను ఆక్కరకు చేర్చుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. సదాశివపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పెదల సంక్షేమం కోసం ఫక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తానని అన్నారు. బిజెపి బిఆర్ ఎస్ ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. ఆగస్టు 15 వ తేదీన రైతులకు 2 లక్షాల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. మళ్ళీ మెదక్ గడ్డ పై ఇందిరమ్మ రాజ్యం రావాలని పేర్కొన్నారు. ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం అరు గ్యారంటీ లు అములు చేసిన ఘనత రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదల కళలు సహకారం అవుతాయని అన్నారు. అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ లోన్ ఉందని అన్నారు. మతాల పేరున బిజెపి రాజకీయం చేస్తోందని అన్నారు. మంచి మనసు తో ఎంపి గా గెలిపించాలని మీ కుటటుంబంలో ఒక్కరిగా సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులుమార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంది కృష్ణ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామారెడ్డి అరుణ్ ఉస్మాన్ తది తరులు పాల్గొన్నారు.

## మంత్రాల నెపంతో తండ్రిపై కానిస్టేబుల్ దాడి

### క్షతగాత్రుడి ఆస్పత్రికి తరలింపు

**నిజామాబాద్,ఏప్రిల్30(నిఘా న్యూస్):** ఉన్నత చదువులు చదివి బాధ్యతాయుతమైన ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కానిస్టేబుల్‌కు బుద్ధి గడ్డితింది. అజ్ఞానంతో కళ్లు మూసుకుపోయాయి. మూఢ నమ్మకాలపై ప్రజలకు కళ్లు తెరిపించాల్సిన కానిస్టేబులే మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో సొంత తండ్రిపై దాడి చేసిన అమానవీయ సంఘటన నిజామాబాద్ జిల్లా ధర్‌పల్లి మండలం ఎన్టీఆర్ నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన బుచ్చన్న కొడుకు రాజేందర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. కాగా, తనపై మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో తండ్రి బుచ్చన్నపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. కుటుంబ సభ్యులు అడ్డుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. రాజేందర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నిందితుడు ప్రస్తుతం భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

## కలెక్టరేట్ ముందు రైతుల ఆందోళన

### ధాన్యంతో వచ్చి నిరసనలు

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్30(నిఘా న్యూస్):** ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ఆగ్రహం చెందారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు రోడ్డుపైనే ధాన్యం పోసి తమ నిరసన తెలిపారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వలిగొండ మండలం రైతులు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ట్రాక్టర్లలో ధాన్యం తీసుకొచ్చి, రోడ్డుపై పోసి నిరసన(ఈజీసప|సబ టరజీసనిజీ) తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారం రోజులైనా ధాన్యం కొంటలేరని రాస్తారోకో చేపట్టారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. కొనుగోళ్లు చేపట్టే వరకు ఆందోళన విరమించమని రైతులు స్పష్టం చేశారు.



చిలుకానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలోనీ సాయిబాబా ఆలయ రజితోత్సవ వేడుకల్లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జరిగిన చండి హోమంలో పాల్గొని సాయిబాబాను దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వారిని శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, గోపి భక్తులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

*-చిలుకా నగర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):*

## ముగిసిన సాయిబాబా ఆలయ రజతోత్సవాలు



**ఉప్పల్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఉప్పల్ ధర్మపురి కాలనీలోని షిరిడీ సాయిబాబా ఆలయ రజతోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరిగాయి. మూడవరోజు పల్లకి సేవ ఊరేగింపుతో ఘనంగా రజితోత్సవాలు ముగిశాయి. మూడవ రోజు సాయిబాబా సహస్ర ఘటాభిషేకం, ప్రత్యేక హోమాలు, 1001కలశాల పూజ నిర్వహించారు. చివరి రోజు మంగళవారం సద్గురు సాయినాథ హోమం రుద్రయుతన హోమం ఆయుష్య హోమం, సహస్ర ఘతాధికార హోమం, ఆంజనేయ హోమం, చండీ హోమం, శ్రీ రామ తారక మంత్ర హోమం హోమం, నవగ్రహ శాంతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ అధ్యక్షులు ఎం మధుకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.సురేందర్ గౌడ్, పరమేష్ కుమార్, పి వేణుగోపాల్,జనరల్ సెక్రటరీ పి.రామారావు, ట్రెజరర్ ఏఎం మాణిక్ ప్రభు,జాయింట్ సెక్రటరీ వేలు, టి.చార్ రెడ్డి, మెంబర్స్ కెవి. ఎస్ఎల్ఎన్ గుప్తా మూర్తి. జి.అనూప్ కుమార్, కే శ్రీనివాస్ రఘు సంగన్, టీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో విషాద ఘటన

### ఆర్థిక ఇబందులతో డాక్టర్ కుటుంబం ఆత్మహత్య

**విజయవాడ,ఏప్రిల్30(నిఘా న్యూస్):** నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పటమట ప్రాంతంలో ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి చెందారు. స్థానికంగా నివాసముంటున్న ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు డి.శ్రీనివాస్ (40)తో పాటు ఆయన భార్య ఉష (38), ఇద్దరు పిల్లలు శైలజ(9), శ్రీహన్ (8), తల్లి రమణమ్మ (65) మరణించారు. మంగళవారం ఉదయం పని మనిషి ఇంటికి వెళ్లి చూడగా బాల్కనీలో శ్రీనివాస్ ఉరేసుకుని కనిపించారు. వెంటనే ఆమె చుట్టుపక్కల వారికి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇంటి లోపల శ్రీనివాస్ భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి మృతదేహాలు ఉన్నాయని.. వాళ్ల గొంతులు కోసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శ్రీనివాస్ ఇటీవల ఆస్పత్రి పెట్టారు. నష్టాలు రావడంతో దాన్ని అమ్మేశారు. అప్పటి నుంచి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. దీంతో ఆయనే కుటుంబాన్ని హతమార్చి ఆపై ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

## ఢిల్లీ కాంగ్రెస్ తాత్కాలిక చీఫ్‌గా దేవంద్రయాదవ్

**న్యూఢిల్లీఏప్రిల్30(నిఘా న్యూస్):**కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ విభాగం తాత్కాలిక అధ్యక్షుడుగా దేవేంద్ర యాదవ్ ను ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. ఆయన నియామకం తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. పంజాబ్ ఏఐసీసీ ఇన్‌చార్జి కూడా ఆయన కొనసాగుతారని పేర్కొంది. డీపీసీసీఐ చీఫ్ పదవికి అరవిందర్ సింగ్ లవ్లీ రాజీనామా చేయడంతో తాజా నియామకం జరిగింది. కీలకమైన ఢిల్లీ యూనిట్ చీఫ్ పదవికి దేవేందర్ యాదవ్ పేరుతో పాటు రాజేష్ లిలోతియా, అభిషేక్ దత్ పేర్లు కూడా పరిశీలనకు వచ్చినట్టు డీపీసీసీ వర్గాలు సోమవారం ఉదయం తెలిపాయి. కాగా, డీపీసీసీ చీఫ్ పదవికి అరవీందర్ సింగ్ లవ్లీ శనివారంనాడు రాజీనామా చేయడం పార్టీలో ఒకింత కలకలం రేపింది. ఢిల్లీ యూనిట్ వ్యతిరేకత వ్యక్తం చేసినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో 'ఆప్'తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడం తనకు అసంతృప్తి కలిగించినట్టు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు పంపిన రాజీనామా లేఖలో లవ్లీ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, తాను పార్టీలోనే కొనసాగుతానని లవ్లీ ప్రకటించారు.

## ఓబులాపురం మైనింగ్ వ్యవహారం

### సుప్రీంను ఆశ్రయించిన న్యాయవాదులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అక్రమ మైనింగ్‌తో ఏపీ, కర్నాటక రాష్ట్రాల సరిహద్దులు చెరిపివేశారన్న ఆరోపణలతో 14ఏళ్లుగా మైనింగ్ జరుపుకుండా నిలుపుదల చేశారని ఓబులాపురం మైనింగ్ కంపెనీ న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కేంద్ర పర్యావరణ కమిటి పరిశీలన జరిపి కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిందని న్యాయవాదులు తెలిపారు. సీఈసీ సూచనలతో రాష్ట్రాల సరిహద్దులను ఖరారు చేస్తూ.. కేంద్రం రెండు రాష్ట్రాలకు ఆదేశాలు పంపిందని వాటిని రెండు రాష్ట్రాలు ఆమోదించాయని ఓబులాపురం సంస్థ న్యాయవాదులు వెల్లడించారు. సరిహద్దు వివాదం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో మైనింగ్ లీజులకు సంబంధించిన సరిహద్దులను కూడా ఖరారు చేసి తిరిగి మైనింగ్ జరుపుకునే వెసులుబాటు కల్పించాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. అక్రమ మైనింగ్ సరిహద్దులు చెరిపివేతపై దాఖలైన ప్రధాన పిటిషన్‌తో పాటే దీనిని విచారిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. జులై చివరి వారంలో విచారణ చేపడుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

కలం నిఘా
బుధవారం, 1 మే, 2024

# మోడీ, అమిత్ షా పై కేసు నమోదు చేయాలి

- బిజెపివి విద్వేష పూరిత రాజకీయాలు
- మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




**ఖమ్మం, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** బిజెపి విద్వేష పూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఇది అత్యంత దుర దృష్టకరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. దేశ ప్రధాని వ్యాఖ్యలు దిగజారుడు తనానికి అద్దం పడుతున్నాయని ప్రధాన మంత్రి పదవి స్థాయిని మోడీ దిగజార్చారని ఆయన తెలిపారు. మంగళవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోలేదన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు, సొంత ఇండ్లు, రైతుల ఆదాయం రెట్టింపు ఇలా ఏ ఒక్క -వాగ్దానాన్ని అమలు చేయ లేదని గత ఎన్నికల్లో రాముడు,రామాలయం పేరుతో లబ్ది పొందారన్నారు. కానీ ఇప్పుడు రాముడుతో ఓట్లు రాలవని ముస్లిం, హిందువుల మధ్య చిచ్చుపెట్టే అసత్య ప్రచారాలకు శ్రీకారం చుట్టారన్నారు.అందరి సంపదను -ముస్లింలకు పంచుతానని మంగళసూత్రాలు ఉండవంటూ నీచ ప్రచారానికి దిగారని గతంలో ఏ ప్రధాన మంత్రి ఇలా నీచ స్థాయికి దిగజారి మాట్లాడలేదని రాజనీతిజ్ఞత లేని కనీస గౌరవం లేని ప్రధానిగా మోడీ చరిత్రలో నిలిచి పోతారన్నారు.

మంగళసూత్రాన్ని గౌరవించ లేని మోడీ మంగళ సూత్రాల గురించి మాట్లాడడం సిగ్గు చేటని కూనంనేని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన 192 స్థానాల్లో బిజెపి బాగా వెనకబడి పోయిందని దీనితో హిందు, ముస్లింల మధ్య ఘర్షణ సృష్టిస్తున్నారని అదే సమయంలో విపక్ష నాయకులను వేధిస్తున్నార న్నారు.ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరేల్ మాదిరి ఇప్పుడు రేవంత్ రెడ్డిని సైతం ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డిపై కేసు పెడితే మోడీ, అమిత్ షాలపై కూడా కేసు పెట్టాలని కూనంనేని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల రద్దుకు సంబంధించి బిజెపి నాయకుల ప్రకటనలో కొంత వాస్తవం ఉందని ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ ప్రచారం చేస్తుంది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ విరుద్ధంగా మోడీ మాట్లాడుతున్నారని అతనిపై కేసు నమోదు చేసిన తర్వాతే ఇతరులపై కేసులు నమోదు చేయాలని కూనంనేని సూచించారు.బిజెపి సోషల్ మీడియా విష ప్రచారం చిమ్ముతుందని ఆర్ఎస్ఎస్ భావాజాలాన్ని చొప్పించే ప్రయత్నం జరుగుతుందన్నారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేనికి నిదర్శనమన్నారు. నియంతృత్వం, నిరంకుశత్వం, స్వేచ్ఛలేని బిజెపి పాలన పోవాలని కాంగ్రెస్ కు మద్దతునిస్తున్నామని 17నియోజక వర్గాల్లోను బేషరతుగా మద్దతిస్తున్నామని కూనంనేని తెలిపారు.అన్ని పార్లమెంటు - నియోజక వర్గాల్లోను ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నామని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ కమిషనర్ కు వర్తించదా..?



- నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేటర్లతో మేయర్ చాంబర్లో సమావేశం
- మున్సిపల్ కమిషనర్ పై జిల్లా అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు
- కార్పొరేటర్ సాయి సాగర్ గౌడ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర కోడ్ ఉల్లంఘించారని కార్పొరేషన్ 20వ వార్డు కార్పొరేటర్ సాయి సాగర్ గౌడ్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతూ మేయర్ ఛాంబర్లో, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులతో కలసి సమావేశమయ్యారని అన్నారు. కమిషనర్ అనేక చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్యమైన ప్రజలను పీడించడం జరుగుతుందని తనకు అనుకూలమైన వారికే వత్తాసు పలుకుతూ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను కమిషనర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు.కావున తనపై తక్షణమే విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఇక్కడి నుండి వేరే చోటకు బదిలీ చేయాలని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ను కోరడం జరిగిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్, త్వరలోనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## మే డే సంద్భంగా... వాడ వాడలా ఎర్రజెండాలు ఎగురవేయండి

### ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ పిలుపు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సంబంధించిన వాల్ పోస్టర్ ను ఏఐటియుసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశి యాదయ్య అధ్వర్యంలో విడదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ 1886 లోపని భద్రత పనిగంటలు తగ్గింపు కొరకై పోరాటాలు చేసి అసువులు బాసిన చికాగో అమర వీరుల ఆశయ సాధన కొరకై పోరాడాలని పిలుపు ఇచ్చారు. కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనాలు పని భద్రత ఇఎస్ఐ పీఎఫ్ కార్మికులకు సమగ్ర చట్టం మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు 24 వేల జీతం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు దుర్గయ్య, జితయ్య, కృష్ణ, బ్యాగ్యమ్మ, నర్సమ్మ, అమృత, యాదమ్మ, సత్తమ్మ, శంకర్, వెంకన్న, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే7, 8వ తేదీల్లో హెూమ్ ఓటింగ్




**విశాఖపట్నం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విశాఖ జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు 40% అంగవైకల్యం పైబడిన వారికి మే నెల 7, 8వ తేదీల్లో హెూమ్ ఓటింగ్ నిర్వహిస్తామని ఎన్నికల అధికారి కలెక్టర్ మల్లికార్జున ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఒకవేళ రెండు తేదీల్లో ఎవరైనా మిగిలిపోతే మే 9న ఒకసారి అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో 1, 523 మంది హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

## ఎనిమిది గంటల పని కోసం... మళ్లీ పోరాడే రోజులు వచ్చాయి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజ నేయులు



**మధిర ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** 1886లో ఎనిమిది గంటల పని దినంకై పోరాడి సాధించుకున్న కార్మికుల స్ఫూర్తితో మరలా ఎనిమిది గంటల పని దినంకై పోరాడే రోజులు వచ్చాయని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు.మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడిపల్లిలో 138వ మే డే సందర్భంగా గోడపత్రికను జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీ నారాయణతో కలిసి మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం వట్టి చాకిరి ఉండేదని ఒక రోజులో ఎన్ని గంటలు పనిచేయాలో నిర్దేశికత ఉండేది కాదన్నారు.మరలా ఇప్పుడు అదే అంశం పునరావతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థలో కూడా స్వాతంత్రానికి పూర్వం ఉన్న వెట్టి చాకిరీ కనిపిస్తుందన్నారు.పేరుకు ఎనిమిది గంటలైనా రోజుకి 12 నుండి 16 గంటల పాటు కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థలో పని చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో రెండవసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలు తీసుకు వచ్చారన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి కార్మిక సంఘాలు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను అరించి వేసేందుకే 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ మార్చారని ఆయన విమర్శించారు.కనీస వేతన చట్టం ఈ 4 లేబర్ కోడ్ లలో మచ్చుకు కూడా కనిపించదన్నారు.338 రూపాయల ఉన్న రోజు కనీస వేతనాన్ని మోడీ 178 రూపాయలకు మార్చారని ఆయన తెలియజేశారు.రోజుకు 178 రూపాయలు సంపాదించిన సగటు వ్యక్తి తన కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ రంగాలన్నిటిని ప్రైవేటు పరం చేయడానికి మోడీ కంకణం కట్టుకున్నట్టుని పాలిస్తున్నాడని మరొకసారి అధికారంలోకి వస్తే దేశాన్ని సైతం అమ్మకానికి పెడతాడన్నారు. అందుకే కార్మిక శ్రేయస్సు కోసం,దేశ రక్షణ కోసం మరొకసారి మోడీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత కార్మిక వర్గానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,సిపిఐ మధిర మండల కార్యదర్శి కార్యదర్శి ఊట్ల కొండలరావు,బోనకల్ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,రైతు సంఘం మధిర మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, ఏఐటీయూసీ మండల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, ఊట్ల కామేశ్వరరావు తెల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరేశ్వర్ హత్య కేసులో.. నిందితురాలి అరెస్టుకు డిమాండ్



### బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : కంచర్ల

**విశాఖపట్నం, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చుసిన అరాచకాలు, హత్య రాజకీయాలు నిత్యం జరుగు తున్నాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం విశాఖ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరిలోవలోని దళిత యువకుడు అమరేశ్వర్ పై జరిగిన దారుణం విషయములో కనీసం చర్యలు తీసుకోపోవడం సరికాదు అన్నారు. వైసీపీ నేతగా చెప్పుకునే మహిళ దళిత యువకుడిని ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి అతని నుండి డబ్బు తీసుకొని మరి కొంత మందిని చేరిస్తే వారికి కూడా ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ సుమారుగా మూడు కోట్లు రూపాయిలు వసూలు చేసుకొని, తీరా ఉద్యోగం ఇవ్వకుండా సేవ చేసుకునే ఇతడిని ఇబ్బంది పెట్టి అక్రమ సంబంధం అని చెప్పి హత్య చేసి నడి రోడ్డుపై పడేసారు. అధికారం ఉంది కాదా అని పోలీసులను అడ్డు పెట్టుకొని ఈ హత్యను మరో కోణంలో మార్చేలా చేస్తున్నారని ఆరోపించారు.ఈ కేసు విషయంలో బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయకపోతే డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు.

దళిత యువకుడు అమరేశ్వర్ ను సినీ పక్కిలో వైసిపి నేతలు రాళ్లతో కొట్టి చంపేశారని ఆరోపించారు. నేరం చేసినది వైసిపి మహిళ నాయకురాలని పదేపదే చెప్తున్నా నేటికీ పోలీసులు ఆమెపై కనీస చర్యలు తీసుకోలేదని ఈ కేసు విషయంలో ఆమెకు సహకరిస్తున్న విశాఖ ఎంపీ సత్యనారాయణతో పాటు ఆయన అనుచరుడు జీవిలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత యువకుడిపై ఇంతటి దారుణానికి పాల్పడిన వైసిపి నేతలపై ఏం చర్యలు తీసుకుంటారని సీఎం జగన్ మోహన్ రెడ్డిని కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రశ్నించారు. గతంలో దళిత యువకులపై దాడులు జరిగితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి పోరాటం చేశారని వారికి శిక్ష పడేవరకు పోరాటం కొనసాగించారని విషయాన్ని మూర్తి యాదవ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఈ కేసు విషయంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్టు అధినేత కంచర్ల అచ్యుతరావు పార్టీలకు అతీతంగా అమరేశ్వర్ కుటంబం కోసం చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేస్తున్నట్లు మూర్తి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగానే అచ్యుతరావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ ఆయా కుటంబానికి ఆర్థిక సాయంతో పాటు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామన్నారు. తన కోసం నిత్యం కష్టపడి పనిచేసే వ్యక్తుల కోసం తాను ఎంతటి పోరాటానికైనా సిద్దంగా ఉంటానని, అమరేశ్వర్ తన ట్రస్టులో పనిచేసిన వ్యక్తి కావడంతో ఆయన కోసం తాను ఇంతటి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితురాలిను అరెస్టు చేయక పోవడం పోలీసుల వైఫల్యంగా భావిస్తున్నానని, ఇప్పటికైనా నిందుతులను ఆరెస్టు చేసి ఆయా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై వైసీపీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా నేటికి ఎవ్వరూ స్పందించలేదని, బాధిత కుటుంబాన్ని స్థానిక వైసీపీ నేతులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ నేటికి పరామర్శించకపోవడం సరికాదున్నారు. అయితే ఈ ఘటనకు సంబంధించి కూటిమి పార్టీ నేతలంతా తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. పోరాటం వారు కూడా ముందుకు రావడం బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఆశాభావం తనకు ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేత పోతన రెడ్డి, బిజెపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి మురళీమోహన్ రాజు జనసేన పార్టీ నాయకులు నాగలక్ష్మి, పోతు వెంకటప్రసాద్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గున్నారు.



## ఎల్లమ్మ చెరువు కబ్జాలను నివారించండి

**హన్మకొండ, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** హసన్ పర్తి మండలంలోని పెగడపల్లి రెవెన్యూ శివారులో ఉన్న ఎల్లమ్మ చెరువు శిఖం భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్)రాష్ట్ర అధ్యక్షులు కలకోటి మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కబ్జాకు గురవుతున్న చెరువు శిఖం భూములను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతుందని పెగడపల్లి, వంగపహాడ్ గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్నప్పటికీ, స్థానిక తహసిల్దార్ రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని అన్నారు. అధికారుల అండదండలతోనే దర్జాగా కబ్జాలు చేస్తున్నారని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని సంబంధిత భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చారని ప్రజలు ఆరోపిస్తున్నారని దీనిపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపాక మల్లేశం, కార్యదర్శి కొలిపాక రమేష్, మోరే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో తెలుగుదేశం నేతల విస్తృత ప్రచారం





**పాడేరు, ఏప్రిల్ 30 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నుండి గిడ్డి ఈశ్వరిని, అరకు పార్లమెంట్ స్థానానికి కొత్తపల్లి గీతను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం నాయకులు మంగళవారం పాడేరులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వివరిస్తూ తెలుగుదేశం మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు మాజీ సర్పంచులు వార్డు సభ్యులతో పాటు మాజీ సర్పంచ్ పాతూరి బాలరాజు ఎంపీపీ బుర్ర విజయ రాణి, గిమ్మెల బాల, టిఎన్టియుసి మహిళా నేత మర్ల మణి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బరిలో 45 మంది అభ్యర్థులు

### మూడు బ్యాలెట్ యూనిట్లతో పోలింగ్



**అంబర్ పేట, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** ఈసారి లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి రికార్డ్ స్థాయిలో 45 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 17పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి 893మంది తమ నామినేషన్లను దాఖలు చేయగా స్క్రూటినీ తర్వాత 625మంది దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లు రిటర్నింగ్ అధికారులు నిర్ధారించారు. సోమవారం వంద మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 17పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి 525మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి మొత్తం 46 మంది నామినేషన్లు వేయగా, చివరి రోజు ఒక్కరు మాత్రమే నామినేషన్ ను ఉపసంహరించుకున్నారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి 45మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. దీంతో మూడు బ్యాలెట్ యూనిట్లతో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి తీగుళ్ల పద్మారావుగౌడ్, బహుజన్ సమాజాపార్టీ నుంచి దండెపు బస్వానందం, స్వతంత్ర అభ్యర్థులుగా పొన్నపాటి చిన్న లింగన్న, బత్తుల రవి కుమార్ లతో పాటు మరో 38 మంది పోటీలో ఉన్నారు.

## జాగీరులో గుట్టు చప్పుడు కాకుండా నీటిని ట్యాంకులో నింపుతున్న దృశ్యం

### రెచ్చిపోతున్న బోరు నీటి మాఫియా

### జాగీర్లో విచ్చలవిడిగా నీటి వ్యాపారం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్లో రెచ్చిపోతున్న నీటి వ్యాపారస్తులు.లక్షల రూపాయలను తమ ఖజానాలో వేసుకుంటున్నారు. విచ్చలవిడిగా అక్రమ నీటి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. అధికారుల నిఘా లోపంతో రెచ్చిపోయి భూగర్భ జలాలను తోడేస్తూ నీళ్లను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న ఘనులు.ఇకనైనా అధికారులు అక్రమ నీటి వ్యాపారం పై ఒక లుక్కేసి భూగర్భ జలాలను తొడేస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com